ఈ-డివిజనల్ మేనేజర్ పోస్టు తుది జాబితా విడుదల

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఈ-డివిజనల్ మేనేజర్ పోస్టు భర్తీకి సంబంధించి తుది జాబితాను జిల్లా వెబ్‌సైట్ srikakulam.ap.gov.inలో ఉంచినట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల పదో తేదీన నిర్వహించిన రాత పరీక్ష, అనుభవ మార్కులు, వచ్చిన అభ్యంతరాల ఆధారంగా సవరించిన జాబితాను 25న విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అందులోని తొలి పది మందికి 26న కలెక్టరేట్‌లో సర్టిఫికేట్ వెరిఫికేషన్, సిపిటి పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పత్తి దిగుమతి సుంకంపై తాజాగా తీసుకున్న నిర్ణయం రైతులకు శరాఘాతంగా మారనుంది. విదేశాల నుంచి వచ్చే పత్తిపై 11 శాతం సుంకాన్ని తొలగిస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది జిల్లా రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపనుందన్న చర్చ నడుస్తోంది. ముఖ్యంగా పత్తి పండించుకునే రైతులకు ఇది తీవ్ర నష్టం కలిగించనుంది. దిగుమతి సుంకం తొలగింపుతో విదేశాల నుంచి వెల్లువలా పత్తి దిగుమతి కానుంది. దీంతో దేశీయంగా పండిస్తున్న పత్తికి డిమాండ్ తగ్గే ప్రమాదం ఉండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే పత్తి పంట చేతికొచ్చే సమయానికి ధర పడిపోతున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. విదేశాల నుంచి పత్తి వస్తే తమ పరిస్థితేమిటని వారంతా ఆందోళన చెందుతున్నారు.

పత్తికి విపత్తు

- పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని తొలగించిన ఎన్‌డిఎ ప్రభుత్వం
- జిల్లా రైతాంగంపై తీవ్ర ప్రభావం
- గిట్టుబాటు ధర దక్కడం అనుమానమే
- కొనుగోలుకూ ఎదురుచూడాల్సిందే

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో సుమారు 3,500 నుంచి నాలుగు వేల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేస్తున్నారు. ముఖ్యంగా లావేరు, రణస్థలం, పొందూరు, ఎచ్చెర్ల, జి.సిగడాం తదితర ప్రాంతాల్లో రైతులు ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వస్తోంది. 2025-26 సీజన్‌కు గానూ ప్రభుత్వం పత్తికి క్వింటాకు రూ.7,710 మద్దతు ధర ప్రకటించింది. మద్దతు ధర ప్రకటించినా ఏ ఏడాదీ రైతులకు ఆ ధర లభించలేదు. దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రూ.ఆరు వేలకు మించి కొనడం లేదు. పత్తిలో తేమ ఉందని, నాసిరకం పత్తి అంటూ తిరస్కరిస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం 11 శాతం దిగుమతి సుంకాన్ని తగ్గించడంతో, గతేడాది లభించిన ధర కూడా దక్కే పరిస్థితి ఉండదని రైతులు వాపోతున్నారు. పత్తి కొనుగోలు ధర పెరగకపోయినా, పంట ఖర్చులు ఏటికేడు పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు కాస్తయినా దక్కుతున్న గిట్టుబాటు ధర కూడా రాదేమోనన్న ఆందోళన పత్తి రైతుల్లో నెలకొంది

కొనుగోలుపై ప్రభావం

దిగుమతి సుంకం తగ్గింపుతో పత్తి కొనుగోలుపై ప్రభావం చూపనుందని నిపుణులు చెప్తున్నారు. బేసిక్ కస్టమ్ డ్యూటీ, అగ్రికల్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్, సోషల్ వెల్ఫేర్ సెస్ ఛార్జీల పేరుతో వసూలు చేస్తున్న 11 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం తొలగించడంతో, దేశంలోకి పత్తి ముడిసరుకు వెల్లువలా రానుంది. ప్రపంచంలో పత్తి అధికంగా పండించే అమెరికా, బ్రెజిల్, చైనా, ఇతర దేశాల నుంచి అధిక మొత్తంలో దేశంలోకి రానుంది. దీంతో దేశీయంగా పండించే పత్తి పంటకు బాగా డిమాండ్ తగ్గనుంది. ఇది పత్తి కొనుగోలుపై ప్రభావం చూపనుందనే చర్చ నడుస్తోంది.

జీడి రైతుల కష్టాలే పునరావృతం

జిల్లాలో జీడి రైతాంగం ఇప్పటికే గిట్టుబాటు ధర దక్కక, కొనుగోలు లేక గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీడి పిక్కలపై ఐదు శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని 2.5 శాతానికి తగ్గించింది. దీంతో ఘనా, టాంజానియా, ఐవరీకోస్ట్, ఫిలిప్పిన్స్ తదితర దేశాల నుంచి వెల్లువలా జీడి పిక్కలు దేశంలోకి రావడంతో దేశీయ జీడి పంటకు గిరాకీ తగ్గిపోయింది. జిల్లాలో ఉద్దానంతో పాటు ఇతర ఏజెన్సీ ప్రాంతాల్లో పండించే జీడి పిక్కలను కొనుగోలు చేయడానికి వ్యాపారులు ఇష్టపడడం లేదు. దీంతో వారు ఎంత చెప్తే అదే ధరకు పిక్కలను అమ్ముకుంటున్న పరిస్థితి ప్రస్తుతం మనం చూస్తున్నాం. రాబోయే రోజుల్లో పత్తి రైతులకూ ఇదే పరిస్థితి ఎదురుకానుంది. విదేశాల నుంచి తక్కువ ధరకు పత్తి వస్తుండడంతో టెక్స్‌టైల్స్, గార్మెంట్ పరిశ్రమల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయంటే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందో వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

పత్తి రైతులకు నష్టదాయకం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుంది. జిల్లాలో పండిస్తున్న పత్తి పంటకు ధర లేక, కొనుగోలు లేక రైతులు ఏటా తక్కువ రేటుకే అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం వల్ల దళారులు ఎంత చెప్తే అంత ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుంది. పత్తి కొనడానికీ ఎవరూ ముందుకొచ్చే పరిస్థితి ఉండదు. ఇది పెద్ద పెద్ద వస్త్ర పరిశ్రమలకు మేలు చేస్తుంది తప్ప రైతులకు మాత్రం చాలా నష్టదాయకం.

- కె.మోహనరావు, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి

జెడ్‌పి వద్ద ధర్నా చేస్తున్న వికలాంగులు

పింఛన్లు ఆపేయడం అన్యాయం

- జెడ్‌పి వద్ద వికలాంగుల ధర్నా
- ఆందోళన వద్దకు వచ్చి సమస్యలు విన్న కలెక్టర్



వికలాంగుల సమస్యలు వింటున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

రీవెరిఫికేషన్ పేరుతో పింఛన్లు ఆపేయడం అన్యాయమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రమేష్, పి.మోహనరావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం ఇచ్చేందుకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో చేరుకున్న వికలాంగులు తొలుత జెడ్‌పి సమావేశ మందిరం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని, వెరిఫికేషన్‌ను వెంటనే ఆపేయాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న వద్దకు వచ్చిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 40 శాతం కంటే తక్కువ వైకల్యం చూపించి నాలుగు వేల మంది పింఛన్లను ఆపేశారని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు కలెక్టర్‌కు వివరించారు. అర్హులైన వారికి సైతం నోటీసులు ఇచ్చి పింఛన్లు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పదేళ్లుగా పింఛను పొందుతున్నామని, అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఏమిటని పింఛన్‌దారులు ప్రశ్నించారు. పింఛన్‌ను ఉన్నపళంగా ఆపేస్తే ఎలా బతుకుతారని కలెక్టర్ వద్ద గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా గార మండలం అంపోలులో చోటుచేసుకున్న ఘటనను వారు గుర్తుచేశారు. వైకల్యంతో బాధపడుతున్న వారి పరిస్థితిని, ధ్రువపత్రాలను కలెక్టర్‌కు చూపించారు. వైకల్యంతో ఏ పని చేయలేని తమ పొట్ట కొట్టొద్దని కలెక్టర్‌ను వేడుకున్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అర్హత గల ఏ ఒక్కరి పింఛన్‌ను తొలగించబోమని హామీనిచ్చారు.

ఎడతెరిపి లేని వర్షం

నందిగాంలో 36 మి.మీ వర్షపాతం నమోదు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలోని పలుచోట్ల సోమవారం ఎడతెరిపి లేని వర్షం కురిసింది. నందిగాం మండలం మదనాపురంలో అత్యధికంగా 36 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బూర్జ మండలంలో 20.50 మి.మీ, మెళియాపుట్టిలో 19.25 మి.మీ, హిరమండలంలో 15.50 మి.మీ, ఆమదాలవలసలో 14 మి.మీ వర్షపాతం నమోదైంది. మందస మండలం హరిపురంలో 13.50 మి.మీ, నరసన్నపేటలో 11.75 మి.మీ, పలాసలో 11 మి.మీ, శ్రీకాకుళం నగరంలో 10.75 మి.మీ, టెక్కలి మండలం రావివలసలో 10.25 మి.మీ వర్షం కురిసింది. గార మండలం తూలుగులో 9.50 మి.మీ, పోలాకిలో 9 మి.మీ వర్షం కురిసింది. ఎచ్చెర్లలో 7.5 మి.మీ, కంచిలిలో 7.25 మి.మీ, వజ్రపుకొత్తూరులో 6.75 మి.మీ, జి.సిగడాంలో 6.50 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇచ్ఛాపురంలో అత్యల్పంగా 0.75 మి.మీ వర్షపాతం నమోదైంది.

వికలాంగుల పొట్ట కొట్టొద్దు

- కలెక్టర్‌కు వైసిపి నాయకుల వినతి
- 'మీకోసం'కు 102 అర్జీలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

వికలాంగుల పింఛన్‌ను నిలిపివేసి వారి పొట్ట కొట్టొద్దని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, నాయకులు పేరాడ తిలక్, చింతాడ రవికుమార్ అన్నారు. అనర్హుల పేరిట పింఛన్లను తొలగింపును ఆపాలని జెడ్‌పిలో సోమవారం నిర్వహించే 'మీకోసం'లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో వికలాంగులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదల పెన్షన్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. జిల్లాలో మొత్తం నాలుగు వేల మందికి పెన్షన్ దూరం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛను ఇస్తామన్న హామీని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు ఇస్తున్న పెన్షన్లను నిలిపివేస్తోందని విమర్శించారు.

ఎల్ఎల్ పేట మండలాన్ని శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు చేయాలని ఉమ్మి ఆనందరావు, జి.రాము, సీపాన నాగభూషణరావు కోరారు. జిల్లాల పునర్విభజన జరిగితే శ్రీకాకుళం జిల్లాలోనే కొనసాగించాలని, పలాసలో కలపవద్దని కోరారు. ఇచ్ఛాపురం మండలం బెల్లంగి తాటూరులో యూరియా కొరత ఉందని మంగమ్మ రెడ్డి ఫిర్యాదు చేశారు. పోలాకి మండలం కోడూరు ఉన్నత పాఠశాలలో ఆర్ఒ ప్లాంట్ పనిచేయడం లేదని చింతాడ భారతి ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళం నగరానికి చెందిన సరోజని వితంతు పింఛను మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. పలు శాఖలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 102 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, జెడ్‌పి సిఇఒ వి.శ్రీధర్ రాజా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

కదంతొక్కిన విద్యార్థులు

- విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ చలో కలెక్టరేట్
- వర్షాన్ని సైతం లెక్క చేయని విద్యార్థులు
- జెడ్‌పి ఎదుట ఆందోళన

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థులు కదం తొక్కారు. చలో కలెక్టరేట్‌లో భాగంగా సోమవారం నగరంలోని ఏడు రోడ్ల కూడలి నుంచి జిల్లాపరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా విద్యార్థులు ధర్నాలో పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పి.పవిత్ర మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా, విద్యారంగ సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. 2018లో ఆర్ట్స్ కాలేజీకి స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్ నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు చేస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదన్నారు. వెంటనే స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్ నిర్మించాలని, పెండింగ్‌లో ఉన్న రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పిజి చదివే విద్యార్థులకు జిఒ నంబరు 77 రద్దు చేసి, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని కోరారు. విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసు ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఎటువంటి షరతులు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హాస్టల్స్‌కి అభివృద్ధి నిధులు కేటాయించి, సొంత భవనాలు కట్టాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు డి.చందు, కగేష్, చిన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్‌పి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

బూర్జ రైతు సేవా కేంద్రం వద్ద యూరియా టోకెన్ల కోసం బారులు తీరిన రైతులు

యూరియా కోసం బారులు

- వానలోనూ నిరీక్షించిన రైతులు
- అరకొరగా సరఫరా
- నిరాశతో వెనుదిరిగిన అన్నదాతలు

ప్రజాశక్తి - బూర్జ, నరసన్నపేట

పంటకు అవసరమైన దశలో యూరియా లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. రైతు సేవా కేంద్రాలు, పిఎసిఎస్‌ల వద్ద ఎరువుల నిల్వలు లేకపోవడంతో, ప్రైవేటు వ్యాపారులపై ఆధారపడాల్సి వచ్చినా యూరియా అందని పరిస్థితి నెలకొంది. బూర్జ మండల కేంద్రంలో ఒక ప్రైవేటు దుకాణానికి శనివారం 120 యూరియా బస్తాలు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న రైతులు ఉదయానికే క్యూ కట్టారు. సుమారు 500 మంది రైతులు బారులు తీరడం, ఉన్నవి 120 బస్తాలే కావడంతో యూరియా పంపిణీని సోమవారానికి వాయిదా వేశారు. యూరియా పంపిణీకి సంబంధించి రైతుసేవా కేంద్రంలో టోకెన్లు ఇస్తుండడంతో సోమవారం ఉదయాన్నే బారులు తీరారు. వాన కురుస్తున్నా యూరియా అందుతున్న ఆశతో అలాగే నిల్చొన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పోలీసుల కాపలా నడుమ 120 బస్తాలకు టోకెన్ల జారీ ప్రక్రియను చేపట్టారు. మిగతా రైతులకు అందకపోవడంతో ఉసూరుమంటూ వెనుదిరిగారు. ఉదయం నుంచి వచ్చినా యూరియా దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఇచ్చిన వారికీ ఎకరాలతో సంబంధం లేకుండా ఒక యూరియా బస్తాకే టోకెన్ ఇచ్చారు. ఇలా అయితే వ్యవసాయం ఎలా చేయాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ఎరువులు వేయకపోతే పంట దిగుబడులపై ప్రభావం చూపిస్తుందని ఆందోళన చెందుతున్నారు.

నరసన్నపేటలోనూ యూరియా కోసం రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఏ దుకాణం వద్ద చూసినా రైతులు బారులు తీరి ఉంటున్నారు. ఎరువుల కోసం రైతులు బారులు తీరి ఉండడంతో పోలీసు పహారా మధ్య ఎరువులను పంపిణీ చేస్తున్నారు. అయినా నో స్టాక్ బోర్డులు పెడుతుండడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఎరువులను అందజేయాలని కోరుతున్నారు.

ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలం

సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు సరిపడిన ఎరువులు అందించడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.షణ్ముఖరావు విమర్శించారు. స్థానిక సుదర్శన కళ్యాణ మండపంలో కొల్లి ఎల్లయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సిపిఎం సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు అవసరమైన యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చే సబ్సిడీలను బడ్జెట్‌లో తగ్గించడంతో రాష్ట్రాలకు ఎరువుల కేటాయింపులో కోత విధించడం కారణమని తెలిపారు. జిల్లాకు ఖరీఫ్‌లో 42,200 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం 21,644 మెట్రిక్ టన్నులు కేటాయించిందని విమర్శించారు. జిల్లాకు సరిపడిన ఎరువులు కూడా జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఎందుకు కేటాయించలేకపోయారని ప్రశ్నించారు. జూలై కోటా కింద విడుదల కావాల్సిన 9,600 మెట్రిక్ టన్నుల యూరియాలో నాలుగు వేల టన్నులు మాత్రమే వచ్చాయన్నారు. ఆగస్టుకు సంబంధించి ప్రభుత్వం 12వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటికీ 2,500 మెట్రిక్ టన్నులు చేరాయని చెప్పారు. ప్రైవేట్ డీలర్లకు 50 శాతం చేరాయని, దీనివల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.

కేంద్రంలో బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన ఎరువుల్లో కోత విధిస్తే, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు బిజెపి ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. రైతులకు ఎరువులు సరఫరా చేయకుండా పర్యావరణం, ప్రకృతి సేద్యం, కేంద్రీయ సాగు, జీవ ఎరువుల పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు రైతాంగానికి సబ్సిడీలు తెగ్గోసి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టి, ఆ విధంగా భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎరువులను సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం నాయకులు హెచ్.ఈశ్వరరావు, బగాది వాసుదేవరావు, పోలయ్య, బొంతు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కేసుల రాజీకి కృషి చేయాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

వచ్చే నెల 13వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల రాజీకి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటారు వాహన ప్రమాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రజలు, కక్షిదారులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పోలీస్ అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తక్కువ ఖర్చుతో, వేగంగా న్యాయం పొందగలరని తెలిపారు.

CHANGE OF NAME

I, **BEHERA DELHI** S/O BEHERA BHOROTO, House No. 1-195, Kondi Veedhi, Sunnada Village, Palasa Post, Srikakulam District, Andhra Pradesh-532221 have changed my name to **BEHERA DELIP** for All Future Purposes.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDL OF THE DISTRICT JUDGE AT SRIKAKULAM.
E.P.76/2023 ARC/FSBEL/494/ FSAPLALONS000005080209

Between:-
M/S, FIVE STAR BUSINESS FINANCE LTD. REPRESENTED BY ITS AUTHORISED SIGNATORY...DECREE HOLDER-CLAIMANT
And:-
MERAKA LAVANYA AND OTHER
.....JUDGEMENT DEBTOR OPPONENT

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్లో డిక్రీ హోల్డరుకు రావలసిన పైకము కొరకు జడ్జిమెంట్ డెటార్లు యొక్క ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి ఈ కోర్టునందు **తే19-09-2025దిన** వేలం జరుగును. కావున కావలసినవారు పై కోర్టువారి యెదుట **తే 19-09-2025దిన పగలు గం॥ 10-30 ని॥**ల లగాయితు జరుగు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును. సదరు వేలంకు సంబంధించిన ఏమైన వివరములు శ్రీకాకుళం జిల్లా కోర్టు సెంట్రల్ నాజర్ గారిని ఆఫీసులోన్నూ, డిక్రీ హోల్డరు తరుపున న్యాయవాది ఆఫీసులోను లభించును.

SCHEDULE

All that piece and parcel of land at Sy No. 62/2 part, Southern side of Peddaveedhi Garden, Yambaram Village, Yambaram Panchayathi, Laxminarsupeta Mandalam, Amadalavalasa Sub Division Srikakulam District
Measuring North South 66 feet or 20.12 mtrs Length, East West 18 feet or 5.48 mtrs Width, To an extent of 132 Sq. yards or 110.51 Sq.mtrs
Bounded by Vacant site :
EAST : Vacant site of Panku Fakeeru
SOUTH : Slabbed House of Meraka Narayana Rao
WEST : Vacant Site of Panku Guruvulu
NORTH: Rastha
N.B: పై షెడ్యూలు ఆస్థి రిజిస్టర్ తనఖా దస్తావేజు నెం. 279/2019, తేది : 19-2-2019కు లోబడి వేలం జరుగును.

GORLE SOWJANYA LAXMI
ADVOCATE,
SRIKAKULAM, Cell:9160764533

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వరరెడ్డి

ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పబ్లిక్ గ్రీవెన్స్‌లో స్వీకరించే ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన విచారణ చేపట్టి పూర్తిస్థాయిలో పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి పోలీసు అధికారులకు ఆ దేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో 55 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియజేశారు. చట్టప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా ఫిర్యాదులపై ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. స్వయంగా వృద్ధులు, వికలాంగుల అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సమస్యలు, మోసపూరితమైన, ఆస్తి తగాదాల, సివిల్, ఇతరత్రా అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి.

బంజరు దొడ్డికి పశువులను తరలిస్తాం

- ముస్సిపల్ కమిషనర్ రామారావు
- 'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువులను బంజర్ దొడ్డికు తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు అన్నారు. ప్రజాశక్తిలో సోమవారం యథేచ్ఛగా పశువులు సంచారం అనే శీర్షికతో కథనం వెలువడింది. దీనిపై కమిషనర్ స్పందించారు. అనంతరం మాట్లాడుతూ పశువుల యజమానులకు అనేకసార్లు నోటీసులు జారీ చేసి సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వర్షాకాలం పరిశుభ్రతలో భాగంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పాత ఆర్‌అండ్‌బి అతిథిగృహం ఆవరణలో బంజరు దొడ్డి ఏర్పాటు చేశామన్నారు. సంరక్షణకు అవసరమైన సిబ్బందినీ నియమించామన్నారు. పశువుల యజమానులకు మొదటిసారిగా ఒక్కొక్క దానికి రూ.500, రెండోసారి రూ.వెయ్యి, మూడో సారి రూ.2 వేలు అపరాధ రుసుం చేస్తామన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం యజమానులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

బిఎస్‌ఎన్‌ఎల్ జిఎం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

మర్రినాయుడు

బిఎస్‌ఎన్‌ఎల్ జిఎంగా మర్రినాయుడు సోమవారం బాధ్యతలు స్వీరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్‌ఎన్ సేవలు విస్తరణే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. ట్రిపుల్ ధమాకా అమలు చేయనున్నట్లు చెప్పారు. రూ.400కే ట్రిపుల్ ప్లే సర్వీసులు అందజేయనున్నట్లు తెలిపారు. 9 ఒటిటిలు, అపరిమిత కాలింగ్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.140 రీఛార్జితో టివి సేవలు పొందవచ్చునన్నారు. మెరుగైన సేవలు లక్ష్యమని తెలిపారు.

స్మార్ట్ కార్డుల పంపిణీ

ఆమదాలవలస : కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

అక్రమాలకు చెక్ పెట్టడానికి స్మార్ట్ కార్డులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని 15 వ వార్డు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాట్సాప్ గవర్నర్స్ ద్వారా 750 సేవలను ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందిస్తున్నదని తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఏ రేషన్ డిపో నుండైనా రేషన్ సరుకులు తీసుకోవచ్చునని అన్నారు. క్యూ ఆర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డు వల్ల పౌరసరఫరాల వ్యవస్థలో పారదర్శకత సిఎం చంద్రబాబు తీసుకొచ్చారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, కణితి విజయలక్ష్మి, నాగళ్ల మురళీధర్ యాదవ్, తహశీల్దార్ ఎస్.రాంబాబు, మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, మెడికల్ బోర్డు కౌన్సిల్ సభ్యులు చాపర సుధాకర్, పౌరసరఫరాల శాఖ డిటి హనుమంతు మురళి పాల్గొన్నారు.

జలుమూరు : మండలంలోని చల్లవానిపేట సచివాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలోలి పిఎసిఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, జెడ్‌పిటిసి ప్రతినిధి, తహశీల్దార్, ఎంపిడిఒ పాల్గొన్నారు.

గార/శ్రీకాకుళం రూరల్ : గార మండలం రామచంద్రాపురం పంచాయతీ జొన్నలపాడు, శ్రీకాకుళం రూరల్ మండలం

లావేరు : స్మార్ట్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

కాజీపేట, సింగుపురం గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే గొండు శంకర్ పంపిణీ చేశారు.

రణస్థలం రూరల్: మండలంలోని రావాడలో స్మార్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్, ఎంపిడిఒ ఈశ్వరరావు, చౌదరి అవినాష్, లంక శ్యామలరావు, లంక ప్రభ, లంక అప్పలనాయుడు, లంక కృష్ణ, పిషిని జగన్నాథం నాయుడు, పిన్నింటి భానోజీనాయుడు పాల్గొన్నారు.

లావేరు : మండలంలోని చిన్నమురపాకలో స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.ఎల్.ఇ.శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, పిన్నింటి మధుబాబు, లుకలాపు అప్పలనాయుడు పాల్గొన్నారు.

కంచిలి : కంచిలి రాధాకృష్ణ ఆలయం వద్ద స్మార్ట్ కార్డులను సోమవారం కూటమి నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షులు వాసాల రమేష్‌రెడ్డి, టిడిపి ఉపాధ్యక్షులు ఖగేష్, నియోజవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రవికుమార్, ప్రదీప్, డీలర్ విజయ్‌బాబు పాల్గొన్నారు.

బూర్జ: బూర్జ సచివాయలంలో లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ వై.వి. పద్మావతి, డిటి బి.సత్యవతి, ఎంపిటిసి సిహెచ్.పోలినాయుడు, విఆర్ఒ అప్పలనాయుడు, కార్యదర్శి బి.కిరణ్‌కుమార్, నీటి సంఘం ఉపాధ్యక్షులు బి.సూర్యారావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని గొడ్డలో స్మార్ట్ రేషన్ కార్డులను పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అందజేశారు. తహశీల్దార్ బడే పాపారావు, ఎంపిడిఒ నరసింహప్రసాద్ పండా, టిడిపి మండల అధ్యక్షులు నంబాల వెంకటరావు, సీనియర్ అసిస్టెంట్ జగన్మోహనరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కవిటి: మండలంలోని లబ్ధిదారులందరికీ పూర్తిస్థాయిలో డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తహశీల్దార్ మురళీ మోహన్ తెలిపారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన డిజిటల్ రేషన్ కార్డులను కవిటి రేషన్ షాపు-2 పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, ఎఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎర్ర బాసుదేవ్ ప్రధాన్, టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, నాయకులు సీపాన వెంకటరమణ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : పట్టణంలో అలీ రేషన్ డిపో వద్ద డిటిలు శ్రీహరి, సంతోష్‌కుమార్‌లు కొత్త రేషన్ కార్డులు అందించారు. మండలంలోని 49 రేషన్ డిపోల్లో 26,247 కార్డులు పంపిణీ

శ్రీకాకుళం రూరల్ : స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు లోపింటి పద్మనాభం, టిడిపి పట్టణ అధ్యక్షులు పత్రీ తవిటయ్య, దక్కత ఢిల్లీరావు, సాలిన ఢిల్లీ, నందిక జాని, కాళ్ల దిలీప్, లీలారాణి, కొండ శంకర్‌రెడ్డి, శాసన శేఖర్, కృష్ణయ్య, దాసరి శేఖర్, కొర్రయి ధర్మరాజు, నీలాపు వెంకటరెడ్డి, ఆసి ధర్మరాజురెడ్డి, గాలి పాపారావు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

పలాస: మండలంలోని రెంటికోటలో స్మార్ట్ రేషన్ కార్డులను ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, తహశీల్దార్ కళ్యాణచక్రవర్తి, ఆర్ఐ ప్రసాదరావు, కార్యదర్శి సద్గుణబాబు పాల్గొన్నారు.

కొత్తూరు : కొత్తూరులోని స్మార్ట్ కార్డులను తహశీల్దార్ కె.బాలకృష్ణ, సర్పంచ్ పడాల కృష్ణవేణిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అగతముడి మాధవరావు, పిఎసిఎస్ అధ్యక్షులు మాతల గాంధీ, అరుణ్ కమార్, గోగుల వరప్రసాద్ నాయుడు, టొంపల తిరుపతిరావు, చోడవరపు రాము తదితరులు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని రాపాక, పొందూరు, కేశవదాసుపురం, కృష్ణాపురం, కింతలి గ్రామాల్లోని రేషన్ డిపోల వద్ద కూటమి నాయకులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగులపల్లి రామ్మోహన్, కూటిమి నాయకులు బలగ శంకరభాస్కరరావు, గాడు నారాయణరావు, చిన్నంనాయుడు, బాడాన గిరి, చిన్నరంగా, రాంప్రసాద్, అరుణ, శ్రీను, బాబూరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు సచివాలయంలో తహశీల్దార్ సీతారామయ్య, టిడిపి మండల అధ్యక్షులు సూరాడ మోహనరావు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ అరసవెల్లి ఉమామహేశ్వరరావు, అంబటి రామకృష్ణ, కుంది దుర్గారావు, మదనాల సింహాచలం, నెయ్యిల సూర్యానారాయణ, మోస వరప్రసాద్, హేమసుందరరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్మార్ట్ రేషన్‌కార్డులు అందిస్తున్న టిడిపి నాయకులు

పింఛన్ల తొలగింపు నోటీసులు అన్యాయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పింఛన్ల తొలగింపు నోటీసులు ఇవ్వడం అన్యాయమని ఐద్వా జిల్లా కన్వీనర్ అల్లాడ లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గంగరావు సింహాచలం అన్నారు. గార మండలం అంపోలులో కొల్లి అప్పారావు, భార్య లలిత ఆత్మహత్య ఘటనపై వస్తున్న అనేక కథనాలపై పూర్తి సమాచారాన్ని తెలుసుకునేందుకు అంపోలు వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి వెళ్లిఅప్పారావు కుమార్తె కొల్లి దేవిను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.పార్వతి, డాక్టర్లు బి.సుభాషిని, సి.పి.శ్రీదేవి, గీతాప్రియలతో మాట్లాడారు. తల్లితండ్రులను కోల్పోయి దేవి అనాథగా

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

మారిందని. ప్రభుత్వం స్పందించి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి.సూర్యడమ్మ, ఎం.లక్ష్మి, డి.లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంగమ్మ, జి.అనురాధ పాల్గొన్నారు.

మండపాలకు ఉచిత విద్యుత్ అభినందనీయం

ప్రజాశక్తి- ఆమదాలవలస

వినాకయ, దసరా ఉత్సవాల మండపాలకు కూటమి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేయటం అభినందనీయమని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడారు. గతంలో మండపాల విద్యుత్ కనెక్షన్‌కు నిర్వాహకులు రూ.2 వేలు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించాల్సి వచ్చేదని అన్నారు. ఇప్పుడు దానిని తొలగించి కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని అన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

రమేష్ (ఫైల్)

కోటబొమ్మాళి వైశ్యవీధికి చెందిన మల్లా రమేష్ (55) సోమవారం విద్యుదాఘాతానికి మృతి చెందాడు. రమేష్ గత కొన్నేళ్లుగా చిన్న పిండిమిల్లు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇందులో భాగంగా గ్రామస్తులు తీసుకువచ్చిన పిండిని ఆడి, మిషన్ ఆపేందుకు వెళ్లి బటన్ నొక్కాడు. వెంటనే షాక్‌కు గురై కిందపడిపోయి అక్కడకక్కడే మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య వాణి, ఇద్దరు కుమార్తెలు వెన్నెల, అఖిలు ఉన్నారు. వెన్నెలాకు వివాహం కాగా, అఖిల డిగ్రీ చదువుతుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేషన్ ఇంజినీర్‌గా శ్రీనివాసులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

శ్రీనివాసులు

శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీర్‌గా బి.శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో కడప, అనంతపురం జిల్లాల్లో పనిచేశారు. కర్నూలు జిల్లాలో పనిచేస్తూ శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇంజినీరింగ్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. మున్సిపాలిటీ ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

తెలుగు యువత అధ్యక్షునిగా వెంకటరావు

ప్రజాశక్తి- కవిటి

వెంకటరావు

టిడిపి అనుబంధ కమిటీల నియామకంలో భాగంగా మండల తెలుగు యువత అధ్యక్షునిగా కడియాల వెంకటరావు, ఉపాధ్యక్షునిగా బొడ్డ విష్ణుమణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు తెలిపారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదేశాల మేరకు సోమవారం మండల తెలుగు యువత కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా ప్రధాన కార్యదర్శిగా రఘుపాత్రుని శ్రీనివాసరావు, కార్యనిర్వహక కార్యదర్శులుగా ఎర్ర మురళి, తమరాల త్యాగరాజు, బెందాళం తేజేశ్వరరావు, కార్యదర్శులుగా బంజు కనకారావు, చింతల జానకిరామ్, దుదిష్టి బిసాయి, కోశాధికారిగా బల్లెడ అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపాయి.

ఎఎంసి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- జలుమూరు

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. జలుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లతో సాధారణ సభ్య సమావేశంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సమావేశ హాల్, రోడ్లు, ప్రహరీ నిర్మాణానికి, గొడౌన్లు వంటి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ ఎడి ఎల్.వి.మధు పాల్గొన్నారు.

ఎరువులు అందించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

అన్నాజీరావు

జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నదాతలు ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రైతులకు ఎరువులు సరఫరా చేయాలని పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కొర్లకోటలోని ఆయన స్వగృహంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎరువుల సరఫరా నిలిపివేయడం దుర్మార్గమైన చర్య విమర్శించారు. జిల్లాకు రావాల్సిన ఎరువులు ఆలస్యం కావడంతో రైతులకు ఎరువులు సకాలంలో అందక ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్రానికి సరిపడిన ఎరువులను సమకూర్చుకోవాలని అన్నారు.


చెక్కును అందిస్తున్న విప్ అశోక్

నిధులు విడుదల

ప్రజాశక్తి- కవిటి

మండల కేంద్రం కవిటిలో ఇటీవలే నిర్మాణం పూర్తి చేసుకున్న చంద్రశేఖర ఆలయ మండపానికి సంబంధించిన దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన సిజిఎఫ్ నిధులు విడుదలయ్యాయి. ఈ మేరకు రూ.24,26,800 లక్షల చెక్కును ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ చేతులు మీదుగా కాంట్రాక్టర్ పైడిబాబుకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాట్లాడుతూ నిధులు విడుదలకు కృషి చేసిన విప్ అశోక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లేట్లను అందజేస్తున్న సూర్యనారాయణ

పాఠశాలకు ప్లేట్లు వితరణ

ప్రజాశక్తి- పోలాకి

మండలంలోని చెల్లాయివలసలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తట్ట సూర్యనారాయణ, గురివిల్లి అప్పన్నలు సోమవారం 35 స్టీల్ ప్లేట్లు వితరణగా ఇచ్చారు. అలాగే చెల్లాయివలసకు చెందిన మాజీ సైనిక ఉద్యోగి బోర వెంకట్రావు విద్యార్థులకు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ బుక్స్ వితరణగా పంపిణీ చేశారు. వీరికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

జాడుపల్లి సబ్ హెల్త్ సెంటర్‌కు అవార్డు

అవార్డు అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలానికి చెందిన జాడుపల్లి సబ్ హెల్త్ సెంటర్ జిల్లాస్థాయిలో ఘనత సాధించింది. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ పరంగా నిర్వహించిన తాజా విలువాయనలో ఈ కేంద్రానికి జిల్లాలో 2వ స్థానం లభించింది. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిఎంహెచ్ఒ అనిత చేతుల మీదుగా సోమవారం చాపర ప్రభుత్వ వైద్యాధికారి పావని, ఎంఎల్ హెచ్‌పి ప్రియాంక, ఎఎన్ఎం సరస్వతిలు అవార్డును అందుకున్నారు. ఈ ఎంపిక నేషనల్ క్వాలిటీ కంట్రోల్ సూపర్‌వైజరింగ్ కమిటీ ఆధ్వర్యాన జాడుపల్లి సబ్ హెల్త్ సెంటర్ పరిశుభ్రత, సేవల నాణ్యత, రికార్డుల నిర్వహణ, వైద్య సౌకర్యాలు వంటి అనేక మెరుగైన ప్రదర్శన కనబరిచినందుకే ఈ గౌరవం లభించిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని అభినందించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలందించడంలో ఇది ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపారు.

ఆదివారంపేట యుపిహెచ్‌సికి...

శ్రీకాకుళం సిటీ: పట్టణంలోని ఆదివారంపేట యుపిహెచ్‌సికి జాతీయ నాణ్యతా ప్రమాణాల (ఎన్‌క్యూఎఎస్) ధ్రువపత్రం లభించింది. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఎడ్‌పి సమావేశ మందిరంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిఎంహెచ్ఒ కె.అనితలు ధ్రువపత్రాన్ని అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఎచ్చెర్ల, పాతర్లపల్లి, చాపర, బాతువ నాక్ లెవల్ ధ్రువపత్రాలకు అర్హత సాధించాయని చెప్పారు.

కష్టానికి కాంస్యం కానుక

ప్రజాశక్తి- కవిటి

కాంస్య పతకంతో దుదిష్టి మజ్జి

విజయం అనేది ఒక్క రోజులో దక్కదు. రోజూ కష్టపడేవారికి, ఓర్పుతో చెమటోడ్చేవారికి అది సహజంగానే వస్తుంది. ఈ సత్యాన్ని కవిటి మండలం తిప్పనపుట్టుగకు చెందిన డియర్స్ ఫిట్నెస్ జిమ్ కోచ్ దుదిష్టి మజ్జి తన విజయంతో నిరూపించారు. ఇప్పటికే పలు పోటీల్లో సత్తా చాటిన దుదిష్టి మజ్జి విశాఖపట్నంలో నిర్వహించిన ఐసిఎన్ హైదరాబాద్ నేషనల్ బాడీ బిల్డింగ్ కాంపిటేషన్లో పాల్గొన్న మూడు విభాగాల్లో మూడు కాంస్య పతకాలు సాధించి మరోసారి సత్తా చాటాడు. ఇది కేవలం ఆయన శరీర సౌష్టవానికి గుర్తింపు కాదు. ఆయనలోని క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధతకు లభించిన గౌరవం. 'బాడీబిల్డింగ్ అంటే కేవలం మసిల్స్ పెంచుకోవడమే కాద అది ఓ జీవన విధానం. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం, ఓర్పు, ఆత్మవిశ్వాసం కలిసినప్పుడే నిజమైన ఫలితాలు వస్తాయి' అని మజ్జి చెప్పే మాటలు ఈ తరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్‌కు అవార్డు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

అవార్డు అందుకుంటున్న మేనేజ్‌మెంట్ ప్రతినిధి

వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ 2021లో వినాయక చవితి రోజు ప్రారంభమైంది. ఇప్పటికే ఐదు వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా సంస్థ అధినేత విజయ్ కుమార్ ప్రజాశక్తితో మాట్లాడుతూ ముందుగా సంస్థకు సహకారం అందించిన కస్టమర్లకు, రైతన్నలకు, మిత్రులకు, శ్రేయోభి లాషులకు వినాయక చవితి, సంస్థ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సంస్థ ఉత్తరాంధ్రలోనే రైతన్నలకు అతి తక్కువ ధరల్లో అత్యాధునిక వ్యవసాయ యంత్రాలు అందించడం వలన రైతులు యంత్రాలను బాగా ఉపయోగించి కూలీల ఖర్చు తగ్గించుకొనడమే కాకుండా పంట దిగుబడిని పెంచుకుంటున్నారన్నారు. తమ సంస్థ ప్రభుత్వ సబ్సిడీతో పాటు హోల్‌సేల్, రిటైల్ ధరల్లో అత్యాధునిక వ్యవసాయ యంత్రాలు, సర్వీస్ అండ్ స్పేర్‌పార్ట్స్ సపోర్ట్‌తో అందించడం జరుగుతుందని అన్నారు. 20 ఆగస్టు 2025న వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ పెర్ఫార్మెన్స్ గుర్తించి చెన్నైకు చెందిన గ్రీవ్స్ ఇంజినీరింగ్ కంపెనీ బెస్ట్ ఎమర్జింగ్ స్టార్ డీలర్‌గా అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు.

యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

ప్రజాశక్తి- పలాస

యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. కాశీబుగ్గలోని సాయి శిరీష కళాశాలలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన సోమవారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేస్తోందన్నారు. గతంలో యువత ఉద్యోగాల కోసం నగరాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు కంపెనీలే వచ్చి మేళాల్లో ఉద్యోగాలు ఇస్తున్నాయని అన్నారు. జాబ్‌మేళాకు హాజరైన నిరుద్యోగ యువత ఉద్యోగావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఉరిటి సాయికుమార్ మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగావకాశం వచ్చినా దూరంతో సంబంధం లేకుండా అభ్యర్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మేళాలో 16 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు.

మాట్లాడుతున్న బాబూరావు

531 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 207 మందికి పలు కంపెనీలకు ఎంపికయ్యారు. వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు నైపుణ్యాభివృద్ధి అధికారి చంద్రమౌళి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, ఎల్.కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, టిడిపి పట్టణాధ్యక్షులు బి.నాగరాజు, ఎం.సరేంద్రచిన్ని తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నపై ఆరోపణలు తగవు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మాట్లాడుతున్న అప్పారావు

వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుపై వైసిపి నాయకులు నిందారోపణలు చేయడం తగదని గోవిందపురం నీటి సంఘాల డైరెక్టర్ కరి అప్పారావు అన్నారు. కోటబొమ్మాళిలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. రైతులు తమకు చిన్నచిన్న ట్రాక్టర్లు, కోత మిషన్లు, స్ప్రింకర్లు కావాలని అచ్చన్నకు అడిగారని అన్నారు. వాటిని ఒక లిస్టుగా తయారు చేసి అధికారులతో మాట్లాడి ఎక్కువ సబ్సిడీతో రైతులకు పరికరాలను ఇచ్చారని అన్నారు. రైతు క్షేమాన్ని కోరే అచ్చెన్నపై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. వైసిపి హయాంలో రైతులకు 50 శాతం సబ్సిడీపై స్ప్రింకర్లు ఇచ్చిన పది శాతం కమీషన్ పెంచి రైతులు వద్ద తీసుకునే వారిని, దీనిని వైసిపి నాయకులు మరిచిపోతే ఎలా అని ఎద్దేవా చేశారు. టిడిపి చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు గుప్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి భోజన గోవిందరాజులు, టిడిపి బిసి విభాగం కార్యనిర్వాహణ కార్యదర్శి సహస్ర మహంతి, ఆనందరావు, టిడిపి మండల అధ్యక్షుడు కోరాడ చిన్న గోవిందరావు, కోరాడ పెద్ద గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల తయారీపై పోటీలు

పొందూరు: పొందూరు పట్టణంలోని మానసవేణి హైస్కూల్‌లో మట్టివినాయక విగ్రహాల తయారీపై సోమవారం విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను ఆడపిల్ల సేవా సొసైటీ చైర్మన్, మహిళా పోలీస్ ఎం.లావణ్య అందజేశారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎం.ఆర్.ఆర్.సిహెచ్.కుమార్, కరస్పాండెంట్ జి.ఈశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎం.కిశోర్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాలను అందజేస్తున్న లావణ్య

గంజాయితో పది మంది అరెస్టు

వివరాలను వెల్లడిస్తున్న సిఐ అవతారాం

రణస్థలం రూరల్: గంజాయి విక్రయిస్తున్న 10 మంది యువకులను జె.ఆర్.పురం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 22.5 కేజీల గంజాయి, ఐదు సెల్‌ఫోన్లు, ఒక మోటార్ సైకిల్, డిజిటల్ వేయింగ్ మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జె.ఆర్ పురం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో జె.ఆర్ పురం సిఐ ఎం.అవతారాం వెల్లడించారు. ఎచ్చెర్ల మండలం కుశాలపురానికి చెందిన బి.పవన్ కుమార్, ఎచ్చెర్లకు చెందిన ఎల్.పవన్ కుమార్, రణస్థలం మండలం పైడిభీమవరానికి చెందిన ఆళ్ల వెంకటరావు, రణస్థలం జగనన్న కాలనీకి చెందిన సురవరపు వరప్రసాద్, శ్రీకాకుళం నగరానికి చెందిన బనిశెట్టి భాను వెంకటప్రతాప్, ముడిల మోహన్ వెంకట ప్రతాప్, తుపాకుల అనిల్ కుమార్, విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం కొత్త కొప్పెర్లకు చెందిన ఇనకోటి ముకుంద, లంకలపల్లి దినేష్, ఒడిశా రాష్ట్రం పొత్తంగికి చెందిన గుంతశుక్ర పైడిభీమవరంలోని భూమాత టౌన్‌షిప్ వద్ద గంజాయితో పట్టుబడ్డారని తెలిపారు. పవన్ కుమార్, ముకుందతో కలిసి దినేష్ మోటార్ సైకిల్‌పై ఒడిశా రాష్ట్రం కొరాపుట్ సమీపంలోని పొత్తంగి వెళ్లి గుంతశుక్ర వద్ద 22.5 కేజీల గంజాయి కొన్నారని చెప్పారు. 5 ప్యాకెట్లుగా విడివిడిగా చేసి విక్రయించేందుకు గుంతశుక్రతో కలిసి అదే బైక్‌పై ఈనెల 24న వచ్చారని చెప్పారు. పైడిభీమవరం వద్దకు వచ్చి తెచ్చిన అనిల్ కుమార్, పవన్ కుమార్‌కు ఫోన్ చేశారు. వారందరూ కొంత గంజాయి సేవించి, వారి వాటాకు వచ్చిన ప్యాకెట్‌ను హైదరాబాద్‌లో ఉన్న బాడాన సౌమిత్, బెంగుళూరులో ఉన్న మొదలవలస సందీప్‌కు విక్రయించేందుకు ఉండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిఐ ఎం.అవతారాం, జెఆర్ పురం, లావేరు ఎస్ఐలు ఎస్.చిరంజీవి, జి.లక్ష్మణరావు, ఎఎస్ఐ ఉమామహేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ కె.కిరణ్ కుమార్, సిబ్బందిని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు మాణిక్యపురం విద్యార్థులు

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జితా నాయక్, అంజలీ బిసాయి రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా సాఫ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు మజ్జి వైకుంఠరావు తెలిపారు. ఈ నెల 30,31 తేదీల్లో గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో వీరు పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు. అదే సమయంలో విద్యార్థుల ప్రతిభకు మెరుగులుదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్ మహంతి, మర్రిపాటి తోటారావు సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి అనుబంధ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి వజ్రపుకొత్తూరు

కిరణ్‌ని అభినందిస్తున్న ఎమ్మెల్యే శిరీష

తెలుగు యువత మండల అధ్యక్షునిగా కొనారి కిరణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వజ్రపుకొత్తూరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల టిడిపి అనుబంధ కమిటీలను సోమవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా బమ్మిడి లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి మురిపింటి అఖిల్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మురిపింటి ఢిల్లేశ్వరరావు, ముగడ గిరి, గుజ్జు భవాని, కార్యదర్శులుగా సైని కళ్యాణి, రాంపాత్రుని చిరంజీవి, కలిశెట్టి స్వప్న, కోశాధికారిగా జమిడి ప్రశాంత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు. వజ్రపుకొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కణితి సురేష్, టిడిపి నాయకులు అరసవిల్లి ఉమామహేశ్వరరావు, సూళ్ళ చిట్టిబాబు, అంబటి రామకృష్ణ, భుజంగారావు, హనుమంతు గిరి, వంక రామారావు, లండ వాసు, సనపల చక్రవర్తి, కదంబాల వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాదపూర్వకంగా కలిశారు.

చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కృష్ణమూర్తిరెడ్డి

ఘనంగా యోగి వేమన జయంతి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పట్టణంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో యోగి వేమన జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తిరెడ్డి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తేలికైన పదాలను పద్య రూపం కల్పించి ప్రజా కవి అయ్యారని అన్నారు. 'ఉప్పు కప్పురంబు ఒక్క పోలికనుండు' వంటి ఎన్నో నీతి పద్యాలను రచించారని పేర్కొన్నారు. చదువు రాని వారితో సైతం ఈ పద్యాలు చదవగలిగే రీతిలో రచనలు చేసి ప్రజల మెప్పు పొందారన్నారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి, పూరి ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, యశోద, పార్వతి, ప్రమీల, సరోజిని, దేవి, రవి, శిరీష, జిహారిక, యువశ్రీ, ఇంటరాక్టు ప్రెసిడెంట్ మోహన్, ప్రియా సెక్రటరీ డి.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్

నేత్రాలపై అప్రమత్తం

సంతబొమ్మాళి : బాల్యదశ నుంచి వృద్ధుల వరకూ నేత్రాలపై అప్రమత్తంగా ఉంటూ తరచూ వైద్యులకు చూపించాలని దండు గోపాలపురం పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.విశ్వనాథ్ గంగాధర్ సూచించారు. మండలంలోని దండుగోపాలపురంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం గ్రామస్తులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులు ఎక్కువగా మొబైల్ ఫోన్లను ఉపయోగించడం వల్ల కళ్లకు సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు ఉన్నవారు ఏటా నేత్రవైద్యుల సలహా తప్పక తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది కె.కృష్ణారావు, వి.వి.కామేశ్వరి, కె.జనార్ధనరావు పాల్గొన్నారు.

నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

నరసన్నపేట : నరసన్నపేట పట్టణంలోని వెంకటేశ్వర నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. పాలక మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేసి సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పాలక మండలి సభ్యులు నిరంతరం ఆలయ అభివృద్ధికి తోడ్పడుతూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వాటికి సంబంధించిన సహాయ సహకారాలు ఉంటాయని హామీనిచ్చారు. కార్పొరేషన్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కళాకారులకు ఘన సన్మానం

ఇచ్ఛాపురం : మహతి సాంస్కృతిక కళాసేవ సంస్థ ఆధ్వర్యాన సోమవారం ప్రపంచ జానపద దినోత్సవం, మహతి సంస్థ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇచ్ఛాపురం పట్టణం రోటరీ క్లబ్‌లో ఇచ్ఛాపురం కవిటి, కంచిలి, సోంపేట మండలాల కళాకారులు శాస్త్రీయ, లలిత సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్‌స్థాయి జానపద కళాకారులచే కోలాటాలు, కూచిపూడి, భరత నాట్యం, జానపదాలు, జానపద పల్లెటూరు పాటలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. బొడ్డకాలి, హరిపురం, తెలుకుంచి, బుద్ధెపుపేట, రత్తకన్నా, గుడ్డిపద్ర, సరదాపురం, నారాయణ బట్టి, జగన్నాథపురం కళాకారులతో కోలాటాలు, వెంకటేశ్వర డాన్స్ అకాడమీ బాలికలచే కూచిపూడి భరతనాట్యం ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి, అనంతరం జానపద గురువు దుర్గాసి సారథి రెడ్డికి సన్మానించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా కళా రంగం వ్యవస్థాపకులు మాడుగుల సుధీర్, ఆల్ ఇండియా కళారంగం విజయనగరం కన్వీనర్ వంగపండు కృష్ణ, కరగాన ఏకాంబరం మాస్టర్ మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ అధ్యక్షులు రంగాల జానకిరామ్‌రెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, ఎంపిపి బోర పుష్ప పాల్గొన్నారు.

కళాకారులను సన్మానిస్తున్న నిర్వాహకులు

పాఠశాలల సందర్శన

నరసన్నపేట: మండలంలో జగన్నాథపురం, లకిమేర ప్రాథమిక పాఠశాలలను ఎంఇఒలు శాంతారావు, దాలినాయిడు సోమవారం సందర్శించారు. సందర్భంగా విద్యార్థులకు పాఠ్యాంశాలపై ప్రశ్నల వేసి జవాబులు తెలుసుకున్నారు. అలాగే మౌలిక సదుపాయాలు, మధ్యాహ్నం భోజనం తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆది కర్మయోగిపై శిక్షణ

మెళియాపుట్టి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు ఆది కర్మయోగి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ శిక్షణలో మండలానికి చెందిన 8 పంచాయతీలకు చెందిన సిబ్బందికి శిక్షణను అందించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో గిరిజనుల సంక్షేమం, ఆరోగ్య సేవలు, శుభ్రత, విద్య, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గిరిజన ప్రాంతాల్లో సత్వర అభివృద్ధి సాధించాలంటే క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది పాత్ర కీలకమని, అందుకే వారికి అవసరమైన శిక్షణను అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఒ విమలారాణి, శాంతిభవాని, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎంపిపి పుష్ప

ఎరువులు పంపిణీ చేయాలని వినతి

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మండలంలో రైతులకు ఎరువులు సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపిపి బోర పుష్ప కోరారు. ఈ మేరకు వ్యవసాయ అధికారి అజయ్ కుమార్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు కేవలం టిడిపి కార్యకర్తలకే ఇస్తున్నారన్న ఆరోపణలు బహిరంగా వినిపిస్తున్నాయని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రతి రైతుకీ ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కారింగ మోహనరావు, దీనబంధురెడ్డి, కారింగ త్రినాథ్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్ వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- నరసన్నపేట

వచ్చేన 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి వాణి తెలిపారు. మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయ, పోలీసు, ఎక్సైజ్ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో పోలాకి ఎస్ఐ జి.రంజిత్, నరసన్నపేట ఎస్ఐ దుర్గాప్రసాద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి వాణి

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

పత్రాలు లేకుంటే చర్యలు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

రైతులకు అందించాల్సిన ఎరువులకు సంబంధించిన పత్రాలు, బిల్ బుక్‌లు సక్రమంగా లేకుంటే చర్యలు తప్పవని విసిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ డి.వి.వి.సతీష్‌కుమార్, ఎఆర్ ఎర్రంనాయుడు హెచ్చరించారు. మండలంలోని కమ్మసిగడాం కూడలిలోని వివిధ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు షాపులను సోమవారం తనిఖీ చేశారు. ఆదిత్య ట్రేడర్స్ షాప్‌లో విత్తనాలు లైసెన్స్ రెన్యువల్ ఆలస్యమైనందున విత్తనాలు విక్రయం 14 రోజులను నిలిపివేయాలని ఆదేశించారు. కనక మహాలక్ష్మి ట్రేడర్స్ షాప్‌లో బిల్ బుక్స్, రిజిస్టర్లు సక్రమగా లేకపోవడంతో సుమారు 4.2 టన్నులు ఎరువులు విక్రయాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. ఎరువులు సరైన ధరలకు రైతులకు అందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి అన్ని రిజిస్టర్లు, బిల్ బుక్‌లు, లైసెన్స్‌లు ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ తరుపున నానో యూరియా, నానో డిఎపి వాడక పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎఒ డి.విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

వ్యర్థ సేకరణ కార్మికులకు 'నమస్తే' పథకం

మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మాట్లాడున్న కమిషనర్ రవి

వ్యర్థ సేకరణ కార్మికులను ప్రభుత్వం 'నమస్తే' పథకం ప్రారంభించిందని మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి తెలిపారు. పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ విభాగపు ఉద్యోగులకు సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రిసోర్స్ సంస్థ హసిరు దళ ప్రతినిధి వై.చిట్టిబాబు టి.పావని ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఈ పథకం అమలు అవుతుందని అన్నారు. ఆమదాలవలసలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా, హసిరు దళ సహాయ సంస్థగా బాధ్యతలు నిర్వహించనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో పలు విభాగాల మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే మట్టి వినాయక విగ్రహాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

మట్టి విగ్రహం అందజేస్తున్నకరుణశ్రీ

ఇంటి వద్దకే మట్టి వినాయక విగ్రహాలను అందిస్తున్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ కరుణశ్రీ తెలిపారు. నగరంలో విగ్రహాలను సోమవారం ఇళ్లకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వినూత్న ఆలోచనతో మట్టి వినాయక ప్రతిమలను ఇంటి వద్దకే సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రకృతి ప్రేమికులు వినాయకుని మట్టి ప్రతిమలను వితరణ చేస్తున్నారన్నారు. అందుకు భిన్నంగా జిల్లాలో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం కొత్తగా అలోచించి సాంకేతికతను వినియోగించి మట్టి వినాయక ప్రతిమల ను ఇంటికే తెచ్చి ఇచ్చే కార్యక్రమా న్ని మొదలు పెట్టా రు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోడానికి క్యూఆర్ కోడ్‌ను ఇచ్చి ప్రజలను తమ వివరాల ను నమోదు చేసుకోవాలని కోరారు. ఒక్క రోజులోనే పట్టణం నుంచి మూడు వేలు మంది తమ తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో చేపట్టాలని ప్రజలు కోరుతున్నట్లు పేర్కొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి- పలాస

ఉద్దాన తాగునీటి ప్రాజెక్టులో పనిచేస్తున్న కొంతమంది కార్మికులను విధులు నుంచి తొలగించడం దారుణమని, తక్షణమే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ యంయల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, అఖిల భారత కిసాన్ మహాసభ (ఎఐకెం) రైతు సంఘం జిల్లా నాయకులు మద్దిల రామారావు, ఎఐసిసిటియు జిల్లా నాయకులు పిన్నింటి నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు పోతనపల్లి అప్పారావు డిమాండ్ చేశారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు కార్మికులు చేపడుతున్న ధర్నా సోమవారంతో పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు, ఉద్దాన తాగునీటి ప్రాజెక్టు ఏర్పాటు చేయగా 130 మంది కార్మికులు పనిచేస్తున్నారని, అందులో కొంత మందిని విధులు నుంచి తొలగించడం దారుణమని అన్నారు. ఇప్పటికీ ఇప్పుడు విధుల నుంచి తొలగిస్తే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. కార్యక్రమంలో నీలాచలం, జోగారావు, కేశవరావు, అప్పారావు, వైకుంఠరావు, హేమసుందర్, శంకర్ బెహరా, కామరాజు, శంకర్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

టెక్కలి : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దామని రాగువలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.యమున కోరారు. పాఠశాల ఆవరణలో సోమవారం మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యాన అంతకుమునుపు మట్టి వినాయకుడిని వినియోగించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్లు బూరాడ సురేష్‌బాబు, మాజీ సర్పంచ్ బడే జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు ధర్మారావు, బడగల ప్రమీల, రంకిడి రామారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని కొలిగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు నరేంద్ర నాథ్ పట్నాయక్ అన్నారు. ఈ మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ పుండి, ధర్మరాజు, జ్యోతి, రేణుకా, అమిత, స్వప్న, దేవకి, వాణి, భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్, పాపారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సోంపేట : పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ మట్టి విగ్రహాలను పూజించాలని ఎస్ఎస్‌సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఉచితంగా మట్టి విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఫౌండేషన్ సభ్యులుపాల్గొన్నారు.

టెక్కలి : మట్టి విగ్రహాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

అల్లు నగేష్‌కు గుర్తింపు

ప్రజాశక్తి- టెక్కలి

నగేష్

పట్టణానికి చెందిన లారీ ఓనర్స్ అసోసియేషన్ల సభ్యునిగా ఉన్న అల్లు నగేష్‌కు గుర్తింపు లభించింది. లారీ యజమానుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా టెక్కలికి చెందిన అల్లు నగేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రకాశం జిల్లా కందుకూరులో నిర్వహించిన రాష్ట్ర మహాసభల్లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నగేష్ తెలిపారు. జిల్లాలోని రవాణా రంగ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లే సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోని ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రాలపై ఆయా జిల్లాల్లో ఉన్న మోటార్ వెహికల్ కార్యాలయంలోనే ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తన నియామకానికి కృషి చేసిన సంఘ అధ్యక్షులు పి.గోపాల్ నాయుడు, ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్పోర్ట్ సౌత్ జోన్ ఉపాధ్యక్షులు వై.వి.ఈశ్వరరావుకు, నగేష్ అభినందనలు తెలిపారు. టెక్కలి ప్రాంతానికి చెందిన నగేష్ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో గుర్తింపు రావడంపై టెక్కలి గ్రానైట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ గ్రానైట్ పాలిష్ సింగ్ యూనిట్ల అసోసియేషన్ అభినందించారు.

ఫోన్‌ను బహుకరిస్తున్న రమేష్

మెగా ఫోన్ బహూకరణ

ప్రజాశక్తి- ఆమదాలవలస

కార్మిక నాయకుడు చాపర రమేష్ కుమార్తె దంత వైద్యులు అనూష పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సోమవారం మెగా ఫోన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎ.రాములు మాట్లాడుతూ సేవా గుణం కలిగిన చాపర అప్పారావు కమలమ్మ కుటుంబ సభ్యులు పాఠశాలలో ప్రార్థన సమయంలో ఉపయోగించే మెగా ఫోన్‌ను బహుకరించారు. జన విజ్ఞాన వేదిక ఎడ్యుకేషన్ సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గొంటి గిరిధర్ మాట్లాడుతూ డాక్టర్ అనూష, రాఘవ నాయుడులు ఆరోగ్య రంగంలో విస్తృతంగా ప్రజా సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పి.రవికుమార్, ఎన్‌సిసి అధికారి పి.మోహనరావు, స్టాఫ్ సెక్రటరీ పి.రామస్వామి నాయుడు ఫిజికల్ డైరెక్టర్ జి.కుమారి, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు కోట ఈశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నర్సింహమూర్తి

చదువుతోనే భవిష్యత్

పలాస : భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే చదువు అవసరమని, విద్యార్థులు నిరంతరం విద్యపై దృష్టి సారించాలని పలాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి అన్నారు. పలాస జూనియర్ కళాశాలలో సోమవారం స్వాగత ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలు వైపు వెళ్లొద్దన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం, స్నేహ పూర్వకంగా మెలగడం అలవాటు చేసుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఎదుగుదలకు ఇంటర్మీడియట్ కీలక దశ అన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేశారు. ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కెపి స్పందన ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

సంతబొమ్మాళి : హైదరాబాద్‌లో పనిచేస్తున్న మండలంలోని నరసాపురం వాసి పిన్నింటి లలిత వైద్య ఖర్చులకు కెపి స్పందన ఫౌండేషన్ సోమవారం రూ.పది వేలు ఆర్థికసాయం అందించింది. ఆమెకు ఇటీవల పనిచేస్తుండగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. దీంతో వైద్యానికి అత్యవసర చికిత్స నిమిత్తం రూ.3.5 లక్షల అవసరమయ్యాయి. విషయం తెలుసుకున్న సంస్థ సభ్యులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి నగదును అందజేశారు. కార్యక్రమంలో ఫౌండర్ షణ్ముఖరావు, సర్పంచ్ భూషణ్‌రెడ్డి, వై.ప్రసాద్, బడే ఆనంద్ పాల్గొన్నారు.

పశువుల వ్యాను పట్టివేత

లావేరు : మండలంలోని బుడుమూరు సంత నుంచి అక్రమంగా నాలుగు ఆవులను తరలిస్తున్న వ్యాన్‌ను పోలీసులు సోమవారం పట్టుకున్నారు. అనంతరం వాహనాన్ని సీజ్ చేసి అందులో తరలిస్తున్న ఆవులను కోష్ట గోసాలకు తరలించారు. లోలుగుకంచారం గ్రామానికి చెందిన గంట్యాడ అప్పలనాయుడు, గొర్లె చిన్నారావులపై ఎఎస్ఐ ముద్దాడ రాజారావు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సి జోగారావు తెలిపారు.